


Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 227 | శనివారం 07 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## ఇస్లామాబాద్‌లో భారీ పేలుడు....



- ఘటనలో 15 మంది మృతి, 80 మందికి పైగా గాయాలు
- శుక్రవారం జుమ్మా ప్రార్థనల సమయంలో జరిగిన దాడి
- ఇది ఆత్మాహుతి దాడి అని అనుమానిస్తున్న అధికారులు

ఇస్లామాబాద్ - సూర్య వాస్తవం

పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్ మరోసారి బాంబు పేలుడుతో దద్దరిల్లింది. శుక్రవారం జుమ్మా ప్రార్థనల సమయంలో ఓ షియా మసీదు లక్ష్యంగా జరిగిన ఈ భీకర దాడిలో కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోగా, 80 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను స్థానిక అధికారులు ధృవీకరించారు. ఇస్లామాబాద్‌లోని ఆగ్నేయ ప్రాంతమైన తర్లాయ్ కలాన్‌లోని ఖదీజతుల్ కుబ్రా మసీదులో ఈ ఘటన చోటుచేసుకుంది.

- మిగతా 2లో..



## సలహాలన్నీ తీసుకోవాలి.. కానీ సరిపోయేది ఎంచుకోవాలి

- విద్యార్థులతో 'పరీక్షా పే చర్చా' కార్యక్రమంలో ప్రధాని మోదీ
- ఇంటర్నెట్ చీప్ గా వస్తోందని సమయం వృథా చేసుకోవద్దని హితవు
- ఆటలు ఆడటం సరదాగా చూడొద్దు.. అదొక నైపుణ్యమని సూచన

2లో

## ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు

- సీఎం చంద్రబాబు
- బలప్రదర్శన కాదు.. అభివృద్ధి ముఖ్యమన్న చంద్రబాబు రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చి చూపిస్తామని వెల్లడి
- గత ప్రభుత్వంలో పోలవరం డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయిందని విమర్శ
- కల్తీ నెయ్యితో లడ్డూ ప్రసాదం తయారు చేయించారని ఆరోపణ
- భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ



అమరావతి - సూర్య వాస్తవం

వైసీపీ అధినేత జగన్ పరామర్శ యాత్రలపై సీఎం చంద్రబాబు ఎదురుదాడికి దిగారు. పరామర్శల పేరుతో గంటల తరబడి ట్రాఫిక్ ఆపి ప్రజలను ఇబ్బంది పెట్టడం, బలప్రదర్శనలతో రౌడీయిజం చేయడం వంటి రాజకీయాలు తన దగ్గర చెల్లవని, ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో తనకు బాగా తెలుసని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడకుండా కేవలం రాజకీయం కోసం బలప్రదర్శనలు చేయడం సరికాదని, ఎన్నికల సమయంలో సత్తా చాటాలని ఆయన హితవు పలికారు. గతంలో కాన్వాయ్‌తో ఒకరి మరణానికి కారణమవ్వడం,

- మిగతా 2లో..



## మనకెందుకులే అనుకోవద్దు...

- ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది: పవన్ కల్యాణ్
- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు మౌనం వీడాలని పవన్ పిలుపు
- కేవలం భక్తులుగా కాకుండా ధర్మ సంరక్షకులుగా ఉండాలన్న డిప్యూటీ సీఎం
- కులం, ప్రాంతం వేరైనా మన ధర్మం ఒక్కటేనని వ్యాఖ్య
- మన విశ్వాసాలను కాపాడుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకం కాదని స్పష్టీకరణ

2లో

## రేవంత్ రెడ్డికి హైకోర్టులో నిరాశ



- ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు
- గండ్ర వెంకటరమణారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కేసు
- కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి పిటిషన్
- రేవంత్ పిటిషన్‌ను తిరస్కరించిన హైకోర్టు

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## కేసీఆర్, కేటీఆర్‌లను కాపాడుతున్నది ఆయనే

- వారిద్దరినీ కిషన్ రెడ్డి కాపాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు
- కిషన్ రెడ్డి కల్వకుంట్ల కిషన్ రావుగా మారిపోయారని ఎద్దేవా అరవింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్ స్మార్ట్ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్న



హైదరాబాద్ - సూర్య వాస్తవం

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో, ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో కేసీఆర్, కేటీఆర్‌లను ఎప్పుడు అరెస్టు చేస్తారని తాను బీజేపీని ప్రశ్నిస్తున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వారిద్దరినీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాపాడుతున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డి ఇక్కడ కల్వకుంట్ల కిషన్ రావుగా మారారని ఎద్దేవా చేశారు. నిజామాబాద్ జిల్లా బర్దీపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎంపీగా ధర్మపురి అరవింద్‌ను రెండుసార్లు గెలిపించినా నిజామాబాద్ ప్రాంతానికి బీజేపీ చేసిందేమీ లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ మూడుసార్లు ప్రధాని అయ్యారని కానీ నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదని విమర్శించారు. ఇక్కడి వ్యవసాయం తెలంగాణకే కాదు దేశానికే ఆదర్శమని అన్నారు. నిజామాబాద్‌లో ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు.



## జగన్ గుంటూరు పర్యటన.. పలువురు నేతలపై కేసులు నమోదు

- గుంటూరులో అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- జగన్ పర్యటన సందర్భంగా ర్యాలీలు నిర్వహించిన పలువురు వైసీపీ నేతలు
- ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారంటూ కేసులు నమోదు

2లో

# సలహాలన్నీ తీసుకోవాలి..
# కానీ సరిపోయేది ఎంచుకోవాలి

**- విద్యార్థులతో 'పరీక్షా పే చర్చా' కార్యక్రమంలో ప్రధాని మోదీ**
**- ఇంటర్నెట్ చీప్ గా వస్తోందని సమయం వృథా చేసుకోవద్దని హితవు**
**- ఆటలు ఆడటం సరదాగా చూడొద్దు.. అదొక నైపుణ్యమని సూచన**

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

"సలహాలు అన్నీ తీసుకోవాలి కానీ మనకు సరిపోయే సలహానే ఎంచుకోవాలి" అని ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులకు సూచించారు. చదువు, విశ్రాంతి, అలవాట్లు, నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడంలో ఒక బ్యాలెన్స్ ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ఆటలను సరదాగా తీసుకోవద్దని, అదొక నైపుణ్యమని హితవు పలికారు. ఈ మేరకు 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ విద్యార్థులతో ముచ్చటించారు. పనితీరుకు సంబంధించి ప్రజలు తనకు ఎన్నో విషయాలు చెబుతుంటారని, వారు ఇచ్చే సలహాలు అన్నీ దేశ ప్రధానిగా తాను స్వీకరిస్తానని మోదీ చెప్పారు. ఇలా స్వీకరించిన సలహాలు సూచనలతోనే తన పనివేళల్లో మార్పులు చేసుకున్నట్లు విద్యార్థులకు వివరించారు. అయితే, తాను విలువలను మాత్రం వదులుకోలేదని వివరించారు. ఈ సందర్భంగా జూదం జోలికి వెళ్లవద్దని వారిని హెచ్చరించారు. ఇంటర్నెట్ తక్కువ ధరకే లభిస్తుందని సమయం వృథా చేసుకోద్దని హితవు పలికారు. పరీక్షలను పండుగలా చేసుకోవాలని, మీతో మీరే పోటీపడాలని మోదీ వారికి సూచనలు చేశారు.

## రేవంత్ రెడ్డికి హైకోర్టులో నిరాశ

**- ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు**
**- గండ్ర వెంకటరమణారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కేసు**
**- కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి పిటిషన్**
**- రేవంత్ పిటిషన్‌ను తిరస్కరించిన హైకోర్టు**

హైదరాబాద్ - సూర్య వాస్తవం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో నిరాశ ఎదురయింది. 2023 ఎన్నికల సమయంలో తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టేయాలని కోరతూ ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను హైకోర్టు కొట్టేసింది. రాజకీయ కారణాలతోనే కేసులు పెట్టారని రేవంత్ తరపు న్యాయవాదులు వాదించినప్పటికీ ఆ వాదనలతో న్యాయస్థానం ఏకీభవించలేదు. కేసు విచారణ దశలో ఉన్నందున ఇప్పుడు కొట్టివేయలేమని స్పష్టం చేస్తూ, రేవంత్ పిటిషన్ ను తిరస్కరించింది. తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది. కేసు వివరాల్లోకి వెళితే... రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 2023లో జరిగిన ఎన్నికల సమయంలో భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభలో రేవంత్ ప్రసంగిస్తూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో, తన వక్తిత్వాన్ని దెబ్బతీసేలా అభ్యంతరకరంగా మాట్లాడారంటూ పోలీసులకు గండ్ర ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా రేవంత్ రెడ్డిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో రేవంత్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు పిటిషన్ ను కొట్టివేసింది.

## కేసీఆర్, కేటీఆర్‌లను
## కాపాడుతున్నది ఆయనే

(మొదటి పేజీ తరువాయి)

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి వేగంగా జరుగుతుందని అన్నారు. తనకు కులం, మతం లేదని, అందరివాడినని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిజామాబాద్ జిల్లా గొప్ప నాయకులను అందించిందని, మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో నిజామాబాద్ మురికికూపంగా మారిందని విమర్శించారు. మోదీ దగ్గర ధర్మపురి అరవింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను స్మార్ట్ సిటీగా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

## జగన్ గుంటూరు పర్యటన..
## పలువురు నేతలపై కేసులు నమోదు

**- గుంటూరులో అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన జగన్**
**- జగన్ పర్యటన సందర్భంగా ర్యాలీలు నిర్వహించిన పలువురు వైసీపీ నేతలు**
**- ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారంటూ కేసులు నమోదు**

గుంటూరు- సూర్య వాస్తవం

అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించేందుకు వైసీపీ అధినేత చేపట్టిన గుంటూరు పర్యటన సందర్భంగా వైసీపీ నేతలు హల్ చల్ చేశారు. పోలీసు యాక్ట్ 30ను పట్టించుకోకుండా అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించారు. ఈ క్రమంలో పలువురు వైసీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... నల్లపాడులో పోతిన మహేశ్, బలసాని కిరణ్ కుమార్ పై కేసు నమోదయింది. మంగళగిరిలో నూనె ఉమామహేశ్వర్ రెడ్డి, తాడేపల్లిలో దొంతిరెడ్డి వేమారెడ్డిపై, నగరంపాలెం ప్రాంతంలో పానుగంటి చైతన్య, నూరి ఫాతిమా, గుంటూరు పట్టాభిపురంలో అంబటి మురళిపై కేసులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ... వైసీపీ నేతలు చేపట్టిన ర్యాలీల కారణంగా గుంటూరులోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. పోలీసు నిబంధనలను ఉల్లంఘించడం, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించడం చట్ట విరుద్ధమని చెప్పారు. ఈ క్రమంలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# ఇస్లామాబాద్‌లో
# భారీ పేలుడు....

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం కావడంతో ప్రార్థనల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు హాజరైన సమయంలో పేలుడు సంభవించడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించాయి. నగరంలోని ప్రధాన ఆసుపత్రుల్లో అధికారులు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మసీదు ప్రధాన ద్వారం వద్ద దుండగుడు తనను తాను పేల్చుకుని ఉండవచ్చని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. ఈ దాడిని పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీ తీవ్రంగా ఖండించారు.

గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ దాడికి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించలేదు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. గత ఏడాది నవంబర్‌లో ఇస్లామాబాద్‌లోని జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ తాజా ఘటనతో రాజధానిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# ఈ తరహా రాజకీయాన్ని
# ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు

(మొదటి పేజీ తరువాయి)

బంగారుపాళ్యంలో మామిడి రైతుల కాయలను తొక్కించడం వంటి చర్యలు వారి రౌడీయిజానికి నిదర్శనమని విమర్శించారు. కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గం, కలుగట్లలో మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. గత ఐదేళ్ల పాలనలో శ్రీవేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠను దెబ్బతీసేలా కల్తీ ప్రసాదంతో టీటీడీని అపవిత్రం చేశారని చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. బాత్రూంలు శుభ్రపరిచే రసాయనాలతో తయారుచేసిన కల్తీ నెయ్యితో లడ్డూలు చేయించారని, దీనిపై సీబీఐ, సిట్ క్లీన్‌చిట్ ఇచ్చిందని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. తాము ఇప్పుడు ఆ తప్పును సరిదిద్ది, నాణ్యమైన లడ్డూ ప్రసాదాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఒకవైపు ప్రతిపక్ష రాజకీయ శైలిపై విమర్శలు గుప్పిస్తూనే, మరోవైపు తమ ప్రభుత్వ అభివృద్ధి అజెండాను, ముఖ్యంగా రాయలసీమ ప్రగతికి సంబంధించిన ప్రణాళికలను ఆయన వివరించారు. ఒకప్పుడు కరవుతో అల్లాడిన రాయలసీమను ఉద్యాన హబ్‌గా మారుస్తున్నామని, ఏటా 200 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు ఈ ప్రాంతం నుంచే వస్తున్నాయని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి సౌకర్యాలతో సీమకు నీరందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. తాను రాయలసీమ బిడ్డనని, ఎన్టీఆర్ కూడా ఈ ప్రాంత ముద్దుబిడ్డేనని గుర్తుచేశారు. గత పాలకులు పోలవరాన్ని గోదాట్లో ముంచేశారని, డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి రూ.400 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఇప్పుడు తాము అదనంగా రూ.1000 కోట్లతో డయాఫ్రామ్ వాల్‌ను పునర్నిర్మిస్తున్నామని, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలం నీటిని రాయలసీమకు మళ్లించిన దూరదృష్టి తమదని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ పేరిట గత పాలకులు డ్రామాలు ఆడారని, అనుమతులు లేవని ఎన్జీటీ ఆపినా మళ్లీ నాటకాలు మొదలుపెట్టారని ఎద్దేవా చేశారు. తాము వెస్ట్ కర్నూలులో వేదవతి ప్రాజెక్టు, గురు రాఘవేంద్ర, రాజోలిబండ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుండ్రేవుల ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రాలతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని, ప్రజలపై ఎలాంటి భారం మోపబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, ఎంపీ నాగరాజు, స్థానిక ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మనకెందుకులే అనుకోవద్దు...

**- ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది: పవన్ కల్యాణ్**
**- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు మౌనం వీడాలని పవన్ పిలుపు**
**- కేవలం భక్తులుగా కాకుండా ధర్మ సంరక్షకులుగా ఉండాలన్న డిప్యూటీ సీఎం**
**- కులం, ప్రాంతం వేరైనా మన ధర్మం ఒక్కటేనని వ్యాఖ్య**
**- మన విశ్వాసాలను కాపాడుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకం కాదని స్పష్టీకరణ**

అమరావతి- సూర్య వాస్తవం

ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుందని, హిందూ దేవుళ్లను, ధర్మాన్ని కించపరిచినప్పుడు మౌనంగా ఉండకుండా తమ గళాన్ని వినిపించాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. సగటు హిందువు మనస్తత్వంలో మార్పు రావాలని, భయంతో లేదా సౌలభ్యం కోసం మౌనంగా ఉండే ధోరణిని వీడాలని ఆయన సూచించారు. దేవుడిపై భయం, విశ్వాసంపై గౌరవం ఉన్నప్పటికీ, మన ధర్మాన్ని ఎవరైనా దురుద్దేశంతో అపహాస్యం చేసినప్పుడు కేవలం వ్యక్తిగతంగా బాధపడి, కర్మకు వదిలేసి ముందుకు సాగే అలవాటు మారాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలను వివరిస్తూ, "మనం కులం, మతం, ప్రాంతం, భాషల పరంగా విభజనకు గురై ఉండవచ్చు. కానీ మనందరి ధర్మం ఒక్కటే, దేవుళ్లు కూడా అంతే. మన విశ్వాసాలను, ధర్మాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించినప్పుడు మన బాధను తెలియజేయడం మనందరి కర్తవ్యం. ఇలాంటి కీలక సమయాల్లో పాటించే మౌనం సమిష్టి చైతన్యాన్ని బలహీనపరుస్తుంది" అని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ కేవలం భక్తులుగా మిగిలిపోకుండా, తమ విశ్వాసాలకు స్పృహతో కూడిన సంరక్షకులుగా కూడా వ్యవహరించాలని ఆయన కోరారు. హిందూ ధర్మాన్ని రక్షించుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకంగా ఉండటం కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ సొంత విశ్వాసాలను, సంప్రదాయాలను కాపాడుకోవడం మాత్రమేనని ఆయన వివరించారు. హిందువులు తమ ధార్మిక బాధ్యతను గుర్తించి, సోమరితనం వీడి, తమ విశ్వాసాల పరిరక్షణకు సమిష్టిగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మార్పు ద్వారానే హిందూ ధర్మం యొక్క గౌరవాన్ని కాపాడుకోగలమని ఆయన ట్వీట్ చేశారు.

## లైంగిక వేధింపుల కేసులో
## జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కు హైకోర్టులో ఊరట

**- అరవ శ్రీధర్ పై ఫిర్యాదు చేసిన ఓ మహిళా ఉద్యోగి**
**- హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన అరవ శ్రీధర్**
**- శ్రీధర్ వివరణ తీసుకోవాలని హైకోర్టు ఆదేశం**



అమరావతి- సూర్య వాస్తవం

లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. తనపై నమోదైన లైంగిక వేధింపుల కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై అరవ శ్రీధర్ వివరణ తీసుకోవాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 35(3) నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, అరెస్ట్ వంటి కఠిన చర్యలు తీసుకోవద్దని సూచించింది. ఒకవేళ అరెస్ట్ చేయాల్సి వస్తే... తప్పనిసరిగా రాతపూర్వకంగా కారణాలను నమోదు చేయాలని ఆదేశించింది. విచారణ సందర్భంగా అరవ శ్రీధర్ తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ... రాజకీయ దురుద్దేశంతోనే శ్రీధర్ పై కేసు నమోదు చేశారని చెప్పారు. వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఎమ్మెల్యే వివరణ తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. దీంతో ఆయనకు స్వల్ప ఊరట లభించినట్టయింది. కేసు వివరాల్లోకి వెళితే... ఓ మహిళా ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాలతో రైల్వే కోడూరు పోలీసులు శ్రీధర్ పై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. అయితే, తనపై ఆమె చేసిన ఆరోపణలు నిజం కాదని ఎమ్మెల్యే తొలి నుంచి వాదిస్తున్నారు. మరోవైపు, పార్టీ పరంగా కూడా ఈ విషయంపై జనసేన అధిష్ఠానం త్రిసభ్య కమిటీతో విచారణ జరిపించిన సంగతి తెలిసిందే.

# వైసీపీపై కూటమి బ్రహ్మాస్త్రం సిద్ధం

**విజయవాడ- సూర్య వాస్తవం**

ఏపీ విషయంలో భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రత్యేకంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో సమావేశం కావడం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ పర్యటన నుంచి వచ్చిన వెంటనే పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబుతో సమావేశం అయ్యారు. వారిద్దరి మధ్య సుదీర్ఘ భేటీ కొనసాగింది. ఇది సాధారణ భేటీ కాదని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పెకిలించే భారీ వ్యూహంతో జరిగిన సమావేశం అని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లోని ప్రకంపనలు సృష్టిస్తోంది. మున్ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా అంశాల్లో టార్గెట్ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.పవన్ ఢిల్లీ వెళ్లారు. అమిత్ షా తో భేటీ అయ్యారు. అటు నుంచి వచ్చిన వెంటనే జనసేన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలకు కీలక ఆదేశాలు ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే విషయంలో వైఫల్యాలను ప్రస్తావించారు. చివరకు తన సోదరుడు నాగబాబును సైతం తప్పు పడుతూ మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. తిరుమల లడ్డు వివాదానికి సంబంధించి ఎందుకు మాట్లాడలేదని కూడా ప్రశ్నించారు. అలా సొంత పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసిన పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబుతో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈరోజు మళ్లీ సీఎం చంద్రబాబు తో పాటు బిజెపి నేతలతో కూడా సంయుక్త సమావేశం నిర్వహిస్తున్నారు పవన్. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసుకుంటూ భారీ వ్యూహం సిద్ధమవుతున్నట్లు స్పష్టమవుతోంది.నెయ్యి వివాదానికి సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం చేపట్టిన విచారణ, దానికి సంబంధించి ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేసింది. అయితే 36 మంది నిందితులుగా చూపింది. అందులో కల్తీ నెయ్యి సరఫరా చేసిన డైరీ యజమానులు, టిటిడి మాజీ ఉద్యోగుల పాత్ర బయటపడింది. నెయ్యి బదులు పామాయిల్ మిశ్రమాన్ని, కెమికల్స్ ను వాడి కోట్లాదిమంది భక్తుల నమ్మకాన్ని తాకట్టు పెట్టిన వారిని అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం బలమైన సందేశాన్ని పంపాలని నిర్ణయించింది. కేవలం అరెస్టులకి పరిమితం కాకుండా.. గత ప్రభుత్వంలోని కీలక నేతల ప్రమేయంపై ఆధారాలను ప్రజల ముందు ఉంచే ఆలోచనలో ఉంది కూటమి.ఒక్క మాటలో చెప్పాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక విధానాలను ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేయనుంది కూటమి. ఈ అంశాన్ని కేవలం ఒక కేసుగా మాత్రమే కాకుండా.. హిందూ ధర్మ పరిరక్షణ కోణంలో సామాన్య భక్తుల దగ్గరకు తీసుకెళ్లాలని చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఎదురుదాడిని సమర్థవంతంగా తిప్పి కొట్టడమే కాకుండా.. వారు చేసిన తప్పులను ప్రజల వద్ద చర్చించేలా ప్రచార వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో ప్రజాక్షేత్రంలో భారీ బహిరంగ సభలు లేదా ధర్మరక్షణ యాత్రల ద్వారా ప్రజలకు వాస్తవాలను వివరించే అవకాశం ఉంది. ఈ విషయంపైనే పవన్ కళ్యాణ్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో చర్చించారని.. ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత పవన్ ఈ విషయంపై సీఎం చంద్రబాబుతో చర్చించారని.. ఈరోజు రాష్ట్ర బిజెపి నేతలతో కలిసి భారీ వ్యూహరచన చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే టార్గెట్ అవుతుందన్నమాట.

# పతాకస్థాయికి ప్రచారం

**హైదరాబాద్ - సూర్య వాస్తవం**

సాధారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల మధ్య యుద్ధ వాతావరణం ఉంటుంది. పోటాపోటీగా నాయకులు విమర్శలు చేసుకుంటారు. నువ్వా నేనా అన్నట్టుగా వ్యవహరిస్తుంటారు. వ్యూహాలు అమలు చేయడం మాత్రమే కాదు.. వాటిని తమకు అనుకూలంగా నడపడంలోనూ క్రియాశీలంగా వ్యవహరిస్తుంటారు.తెలంగాణలో ఒకప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో యుద్ధ వాతావరణం ఉండేది. ఇప్పుడు మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో వాతావరణం కనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో కేసీఆర్ కుటుంబం మీద విమర్శలు చేస్తున్నారు. కేటీఆర్ నుంచి మొదలు పెడితే హరీష్ రావు వరకు కూడా అదే స్థాయిలో ముఖ్యమంత్రికి కౌంటర్ ఇస్తున్నారు. ఫలితంగా మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ వర్సెస్ కారు పార్టీ అన్నట్టుగా మారిపోయాయి. ఇటీవల స్థానిక ఎన్నికల్లో కమలం పార్టీ కూడా మెరుగైన ఫలితాలు సాధించిన నేపథ్యంలో.. తాను కూడా పురపాలక ఎన్నికల్లో సత్తా చూపిస్తామని కమలం పార్టీ నాయకులు అంటున్నారు. ఇప్పటికే కమలం పార్టీ తమ జాతీయ అధ్యక్షుడిని తెలంగాణకు తీసుకొచ్చింది. ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టింది.తెలంగాణ రాష్ట్రంలో 116 మున్సిపాలిటీలకు ఫిబ్రవరి 11న ఎన్నికలు జరుగుతాయి. ఇవే కాకుండా ఏడు కార్పొరేషన్లు కూడా ఎన్నికలు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు విడుదలవుతాయి. జనవరి 30వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ పూర్తయింది. ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణ కూడా ముగిసింది. మొత్తంగా చూస్తే అన్ని ప్రాంతాలలో పోటీ హోరాహోరీగా ఉంది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో.. ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మెజారిటీ స్థానాలలో గెలుపు తమదేనని చెబుతున్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ భారీగా సీట్లను దక్కించుకుంది. ఈ నేపథ్యంలో అదే హవా మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా కొనసాగుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన మీద మరింత పట్టు లభిస్తుందని.. వచ్చేసారి కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.ప్రభుత్వ వ్యతిరేకత తమకు అనుకూలంగా ఉంటుందని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. అందువల్లే తాము స్థానిక సమస్యలను ఏజెండగా రూపొందించామని.. ఎన్నికలలో ప్రచార అస్త్రులుగా వాటిని ఉపయోగించుకుంటామని గులాబీ నేతలు చెబుతున్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి చుక్కలు చూపించామని.. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే ధోరణి కొనసాగిస్తామని కారు పార్టీ నేతలు అంటున్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇప్పటికే తమ పార్టీ అధినాయకత్వం విధివిధానాలకు పొందించిందని.. వాటికి తగ్గట్టుగా పని చేసుకుంటూ పోతామని కారు పార్టీ నేతలు అంటున్నారు. గ్రేటర్ పరిధిలో కారు పార్టీకి మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్న నేపథ్యంలో.. వారికి పార్టీ అధినాయకత్వం టాస్క్ ఇచ్చినట్టు తెలుస్తోంది. మెజారిటీ స్థానాలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించినట్టు సమాచారం.ఇక బిజెపి పట్టణ ఓటింగ్ మీద ప్రధానంగా దృష్టి సారించింది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలలో తమకు మెరుగైన ఓటు బ్యాంకు ఉందని కమలంపాటి నాయకులు చెబుతున్నారు. అందువల్లే ఆ పార్టీ నాయకులు మునిసిపాలిటీల వారీగా.. కార్పొరేషన్ల వారీగా ఇన్చార్జిలను నియమించారు. అంతేకాదు వారితో పాటు సమీక్షలను నిర్వహిస్తున్నారు. వరుసగా సమావేశాలు కూడా జరుపుతున్నారు. తెలంగాణలో దాదాపు ఐదు కార్పొరేషన్లు.. సగం మున్సిపాలిటీలను దక్కించుకోవాలని కమలం పార్టీ నిర్దేశించుకుంది. అందువల్లే సేవ్ తెలంగాణ.. ఓటు తెలంగాణ అనే నినాదంతో ముందుకు వెళ్తోంది?ఈ ఎన్నికల్లో సిపిఎం, సిపిఐ సత్తా చూపించడానికి సిద్ధంగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో కేడర్ ఉన్నచోట సిపిఎం పోటీ చేస్తుంది. అక్కడ ఉన్న పరిస్థితుల ఆధారంగా సిపిఐ రంగంలో ఉంది. తనకు అవకాశాలకు తగ్గట్టుగా అటు కాంగ్రెస్.. ఇటు గులాబీ పార్టీ నేతలతో సంప్రదింపులు జరిపి.. పోటీలో ఉంది. ఇలా అన్ని పార్టీలు తమ తమ ప్రయత్నాలు చేస్తున్నాయి. అంతిమంగా కార్పొరేషన్లు, మునిసిపాలిటీలలో పాగా వేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాయి. ఈనెల 13తో వెలువడే ఫలితాలు అన్ని పార్టీల జాతకాలు బయటపడతాయి.

# శ్రీనివాసుడితో ఆటలా..

**తిరుమల - సూర్య వాస్తవం**





తిరుమల లడ్డూ తయారీలో కల్తీ జరిగిందా? అన్నది పక్కన పెడితే భక్తుల మనోభావాలతో మాత్రం రాజకీయ నేతలు ఆటాడుకుంటున్నాయి. ఏడు కొండల వాడితో గేమ్స్ ఇప్పటి నుంచి కాదు దాదాపు ఏడాదిన్నర క్రితమే ప్రారంభమయింది. పాలకులయినా.. ప్రతిపక్షమయినా భక్తుల మనోభావాల పట్ల జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. రాజకీయ ప్రయోజనాలు నేడు వస్తాయి. లేకుంటే రావు. అంతే తప్ప కొన్ని వందల దశాబ్దాల నాటి చరిత్ర ఉన్న తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో మాత్రం పాలక, ప్రతిపక్షాలు భక్తులను పట్టించుకోకుండా రాజకీయ పరమావధిగానే ప్రయాణం చేస్తున్నాయి. ఒక రకంగా ఏడుకొండల వాడిని ఓట్లు తెచ్చి పెట్టే ఒక సాధనంగా భావిస్తున్నాయనుకోవచ్చు.నిజానికి సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. తిరుమల లడ్డూ కల్తీ విషయంలో ఎలాంటి వివాదాలు చేయవద్దని, ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినా సరే ఒకిరిని మించి మరొకరు ఈ లడ్డూ ప్రసాదం విషయంలో తప్పటడుగులు వేస్తున్నారు. ఈ వివాదాన్ని సిట్ ఛార్జిషీట్ తర్వాత వదిలేస్తే సరిపోయేది. కానీ దానిని పట్టుకుని లాగినంత మాత్రాన దక్కే ప్రయోజనం మాత్రం ఎవరికీ ఉండకపోవచ్చు. తిరుమల లడ్డూ తయారీ 350 ఏళ్లకు పైగానే సాగుతుంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ లడ్డూ తయారీలో మాత్రం కల్తీ చేయడానికి సాహసించవు. కావాలంటే వేరే మార్గంలో డబ్బులు దండుకునే మార్గం చూసి ఉండవచ్చు కానీ, భక్తులకు అందించే ప్రసాదంలో మాత్రం అటువంటి నీచ చర్యలకు ఎవరూ పాల్పడరు. చివరకు సరఫరా చేసే కంపెనీలు సయితం లాభాపేక్షతో పాటు ఆధ్యాత్మికతతో ఉంటాయన్నది వాస్తవం.?సుప్రీంకోర్టు స్వయంగా జోక్యం చేసుకుని, సీబీఐ పర్యవేక్షణలో సిట్ విచారణ జరుపుతుంటే, దానికి సమాంతరంగా రాష్ట్ర ప్రభుత్వం మరో విచారణ కమిటీని వేయడం అంటే దీనిని లాగేందుకే పాలక పక్షం సిద్ధమయింది. ?కల్తీ జరిగింది అనేది వాస్తవమే అని సిట్ చార్జిషీట్ లో పేర్కొంది. అది సింథటిక్ నెయ్యి అని, అందులో చుక్క పాలు గానీ మీగడ గానీ లేవని తేలింది. అదొక ఘోరమైన నేరం అనడంలో సందేహం లేదు. అయితే ఆ నేరస్తులను శిక్షించడానికి సిట్ నివేదిక సరిపోతుంది. మళ్లీ కమిటీ వేసి సుదీర్ఘంగా సాగదీయడమే పనిగా పాలకపక్షం పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. తిరుమలలో భక్తుల రద్దీ తగ్గలేదు. అంటే ప్రజలు నమ్మడం లేదనే అనుకోవాల్సిందని గుర్తుంచుకోవాలి. సిట్ నివేదిక ప్రకారం బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, అంతే తప్ప ఇక సాగదీయడం శ్రేయస్కరం కాదన్నది గుర్తుంచుకోవాలి.

# కుప్పలు.. కుప్పలుగా చెత్త...!

- డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న
- ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణ
- అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం..



**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం:**

అనంతపురం పట్టణంలోని స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో చెత్త కుప్పలుగా డంపింగ్ యార్డ్‌ను తలపిస్తోంది. ప్రమాదకర వ్యర్థాలు సైతం ఇక్కడే గుట్టలుగా దర్శన మిస్తున్నాయి...? చెత్తకుప్పలు నిల్వ ఉన్న కారణంగా వాతావరణం కలుషితమవు తోందంటున్నారు.

అపరిశుభ్రత కారణంగా దోమల బెడద పెరిగిందని, దుమ్ము, దుర్వాసనతో అనారోగ్య సమస్యలు తలెత్తుతూ జీవనశైలిపై ప్రభావం చూపుతుందని కళాశాల విద్యార్థులు వాపోతున్నారు. ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లాం. అయినా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కళాశాల అధికారులు పట్టించుకోని అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.





# బాలికను గర్భవతి చేసిన ఆటోడ్రైవర్‌ను అరెస్టు చేసిన గుత్తి పోలీసులు



**గుత్తి -సూర్య వాస్తవం:** గుత్తి అనంతపురం జిల్లా ఎస్పీ జగ దీ ష్ ఐపీస్ ఉత్తర్వుల మేరకు ము ద్దాయి అయిన మైనర్ బాలికను గ ర్భవతి చేసిన ఆటో డ్రైవర్ ఓబుల పతి 39 సం,,యస్/ఓ నాగరాజు ని ఈ రోజు అనగా 05.02.2026 న మధ్యాహ్నం సుమారు 12:30 గంట ల సమయంలో గుత్తి మండలంలోని గుత్తి-గుంతకల్ హైవే లో గల నాగస ముద్రం క్రాస్ వద్ద గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్ మరియు గుత్తి సీఐ రామా రావు ఎస్ఐ సురేష్ మరి యు సిబ్బందితో కలిసి అతన్ని ప ట్టుకొని అరెస్టు చేసి అతని వద్ద ఉ న్న నేరానికి వాడిన ఆటోని సీజ్ చేసి అతన్ని జ్యూడిషియల్ రిమాండ్ కోసం కోర్ట్‌లో హాజరు పెట్టడం జరిగింది.



# సీడ్ సప్లయర్స్‌తో చైర్మన్ ధర్మవవరం సమావేశం



**డోన్ -సూర్య వాస్తవం :** విజయవాడలో "ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్" హెడ్ ఆఫీస్‌లో శుక్ర వారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సీడ్ సప్లయర్స్ తో సమావేశం కావడమైనది. ఈ సమావేశంలో సీడ్స్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి రానున్న సీజన్ లో రైతులకు సీడ్ సప్లయ్ విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకొని సహకరించాలని సప్లయర్స్ కి తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి సీడ్ సప్లయర్స్ రావాల్సిన బకాయిల పై ఈ సమావేశంలో ప్రధానంగా వారితో చర్చించడం జరిగింది.

# రమణీయం పత్తికొండ రథోత్సవం

### - పత్తికొండ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన అఖిల భారత కటికె సమాజ్ ఆంధ్ర ప్రదేశ్ కన్వీనర్ సాయి ప్రసాద్



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** పత్తికొండలో వెలసిన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జాతర సందర్భంగా అఖిల భారత కటికే సమాజ్ తరుపున అధ్యక్షుడు సాయి ప్రసాద్ పత్తికొండ కటికే సామాజిక వర్గ ప్రజలకు పత్తికొండ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పత్తికొండ నియోజకవర్గం ప్రజలకు శాంతి, ఆనందం, సంపద, ఆరోగ్యం శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ప్రసాదించాలని కోరుకున్నారు. సాయంత్రం అశేషభక్త జనం నడుమ రథోత్సవంలో పాల్గొనాలని ఆయన తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలను పర్యవేక్షించిన ఫుడ్ కమిషన్ చైర్మన్



**వేంపల్లె - సూర్య వాస్తవం :** ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి శుక్రవారం వేంపల్లి బాలుర ఉన్నత పాఠశాలను పర్య వేక్షించారు. మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థులతో ముచ్చటించి వారి స్థితిగతులను హాస్టల్లో వారికి కల్పిస్తున్న వసతులను గూర్చి అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థుల నుంచి మంచి స్పందన రావడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం కల్పించే అన్ని సదుపాయాలు చక్కగా ఉప యోగించుకొని భావి భారత పౌరులుగా ఎదిగి దేశ సేవ చేయాలని అలా ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరు కోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకట్రామి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు ధర్మారెడ్డి, రవివర్మ, కిరణ్, నాగార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్రైడే- డ్రైడేపై అవగాహన

### - సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య



**సింహాద్రిపురం- సూర్య వాస్తవం:** సింహాద్రిపురం మండలం బిదినం చెర్ల గ్రామంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఫ్రైడే- ఫ్రైడే సందర్భంగా ఇంటింటా ఫీవర్ సర్వే లార్వా సర్వే నిర్వహించి, ప్రజలకు దోమ కాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధి, ఫైలేరియా వంటి వ్యాధులు వచ్చును. అని ఫ్రైడే- ఫ్రైడే పాటించుట వలన దోమల వృద్ధిని అరికట్టవచ్చు అని, డ్రైడే పాటించు విధానం. మన ఇంటి లోపల బయట నిల్వ ఉన్న నీటిలో దోమ గుడ్లు పెట్టును. దోమ గుడ్ల నుండి లార్వా, లార్వా నుండి దోమగా మారుటకు పది రోజులు సమయం పట్టును. లార్వా దోమగా మారక ముందే ఏడవ రోజున నీరు నిల్వ ఉంచిన తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయ పీచుతో బాగా శుభ్రపరిచి కడిగి ఆరబెట్టవలయును, ఆరబెట్టిన తరు వాత నీటిని నింపుకొనవలెను. మనం సాధారణంగా ప్రతి శుక్రవారం ఇంటిని శు భ్ర పరచుకుంటాం అందులో భాగంగా పైన తెలిపిన విధంగా వారానికి ఒకసారి తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటిని శుభ్రపరిచిన లార్వాదశలోనే దోమల్ని నాశనం చేయవచ్చును. ఇది ఖర్చులేని విధానం సులభంగా చేసుకొనవచ్చును. ఎటువంటి రసాయనాలు వాడము కాబట్టి వాతావరణం కలుషితం ఉండదు. ఊరిలో అందరూ ఒకే రోజు డ్రైడేని పాటించిన యెడల దోమల్ని సమర్థ వంతంగా అరికట్టవచ్చని సిద్దయ్య అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సుకు మార్, సూపర్వైజర్ లక్ష్మీదేవి సి.హెచ్.ఓ. దిల్ షాద్ ఆశా రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



## జగన్ మీద కక్షతో చంద్రబాబు

# తిరుమల ప్రతిష్టను దెబ్బతీయడం శోచనీయం

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లి - సూర్య వాస్తవం:** జగన్ మీద కక్షతో, జగన్‌ను రాజకీయం గా దెబ్బతీయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల ప్రతిష్టను, తిరుమల లడ్డు ప్రతిష్టను, కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ప్రతిష్టను దెబ్బతీయడం దురదృష్టకరం,శోచనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలుబుచ్చారు. శుక్ర వారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశం లోని అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశంలోనే అత్యున్నత దర్యాప్తు సంస్థ అయిన సిబిఐ ఏర్పాటు చేసిన సిట్ నివేదిక ఇవ్వడం, ఏసీబీ కోర్టులో చార్జి సీటు వేయడం జరిగిందని అన్నారు. ఈ చార్జ్ షీట్‌లో టీటీడీకి సరఫరా చేసిన నెయ్యిలో నెయ్యి లేదు, జంతువుల కొవ్వు ఉందని నిర్ధారణ కాలేదు, ఇందులో పామాయిల్, పామ్ కర్నెల్ ఆయిల్ బీటా కెరోటిన్ ఉన్నట్లు పేర్కొన్నారు. 60 లక్షల కిలోల సరఫరా చేయడం జరిగిందని, 20.01 కోట్ల లడ్లు తయారు చేయడం జరిగిందని, ఇందులో దాదాపు 250 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, 36 మంది నిందితులను చార్జ్ సీట్లో పేర్కొనడం జరిగింది . అందులో సరఫరా దారులైన ఏఆర్ డైరీ, వైష్ణవి డైరీ,బోలె బాబా డైరీ, టిటిడి అధికారులు, టీటీడీ ఉద్యోగులు ఉన్నారు. ఈ చార్జ్ షీట్ ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సింది పోయి చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్, కూటమి నాయకులు పదేపదే జంతువుల కలిసిందని టామ్ టామ్ చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. దీనివలన జగన్ ప్రతిష్ట బదులు వెంకటేశ్వర స్వామి, టీటీడీ, తిరుమల లడ్డు ప్రతిష్ట దెబ్బతింటున్నదని కూటమి నాయకులు ఆలోచించకపోవడం శోచనీయం. ఒక విధంగా చెప్పాలంటే కూటమి నాయకులు సెల్ఫ్ గోల్ కొట్టుకుంటు న్నారు. ఇప్పటికైనా జంతువుల కొవ్వు కలిసింది అన్న ప్రచారం మాను కొని సిట్ వేసిన చార్జి షీట్ ఆధారంగా, అవినీతి ఆధారంగా నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం మంచిదని కూటమి ప్రభుత్వానికి తులసి రెడ్డి సూచించారు.

# నూతన షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన గుంతకల్ ఎమ్మెల్యే





**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలో ఉన్న సి.యస్.ఐ. టి.ఎ రాయలసీమ అధ్యక్ష మండలం మాల్టన్ స్మిత్ ఎడ్యుకేషన్ కాం ప్లెక్స్ ఫేస్-11 వారి ప్రత్యేక ఆహ్వానం వేరకు ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం శాస నసభ్యులు గుమ్మనూరు జయరాం ముందుగా ఎమ్మెల్యేకి సియస్ఐటిఎ చర్చి వారు బాణ సంచాలు పేల్చి శాలువా కప్పి పూలమాలవేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గుత్తి పట్టణం సియస్ ఐటిఎ చర్చిలో ప్రార్థనలు చేసిన అనంతరం చర్చినుండి గుత్తి పట్టణం గాంధీ సర్కిల్లో ఉన్న నూతన కాంప్లెక్స్ వరకు భారీ ర్యాలీగా వచ్చి షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రూములు తీసుకున్న వ్యాపారస్తులు మంచిగా వ్యాపారాలు చేసుకుంటే చర్చి వారు ఇంకా అభివృద్ధి చేస్తారని తెలియజేశారు. వ్యాపారస్తులకు శుభాభినందనలు తెలియజేశారు.

అనంతరం నూతనంగా నిర్మించబోయే షా పింగ్ కాంప్లెక్స్ కు భూమి పూజ చే శారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే క్రిస్టియన్స్ వారిని చాలా ఆదుకుందని తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సియస్ ఐటిఎ చర్చి నూతన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి నన్ను పిలవడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సియస్ఐటి ఎ చర్చి ఫాదర్స్, బిషప్ ఐజాక్ వరప్రసాద్, కరస్పాండెంట్ రస్సెల్ కిరణ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సీఎస్ఐఆర్డీ పరిధిలో ఉన్న స్థలాల్లో విద్యా సము దాయాలు నిర్మించి అభివృద్ధి చేస్తున్నట్లు బిషప్ తెలిపారు. విద్యార్థు లకు మెరుగైన వసతు లు కల్పించడమే తమలక్ష్యమని పే ర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సియస్ఐఏ చర్చి ఫాదర్స్, సభ్యులు గుత్తి పట్ట ణం, మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ పథకాలు కూటమి నాయకులకేనా

### - ప్రోటోకాల్ పద్ధతులను పాటించని అధికారులు
### - 32వ వార్డు కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి



**పులివెందుల -సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వ పథకాలు పార్టీ సభ్యులకే చెందేలా అధికారుల చర్యలు ఉన్నాయని, ఏదైనా ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించినప్పుడు ఆ ప్రాంత ప్రజా ప్రతినిధికి ఆహ్వానం అందించాలన్న ప్రోటోకాల్ విషయాలను అధికారులు గుర్తుంచు కోలేకపోతు న్నారని 32వ వార్డు కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల మున్సిపాలిటీ పరిధి లోని బ్రాహ్మణపల్లి గ్రామంలో అగ్రికల్చర్ ఆధ్వర్యంలో పులివెందుల మండలంలోని ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని తేనెటీగలు, వానపాముల ఒక ప్రోగ్రాం తీసుకోవడం జరిగిందన్నారు. దాన్ని గ్రామ మొత్తానికి తెలియకుండా కేవలం కూటమి నాయకులకు అనుకూలమైన ప్రాంతంలో అధికారులు సమావేశం ఏర్పాటు చేసి కూటమికి అను కూలంగా ఉన్న కొంతమందిని లబ్ధిదారులుగా ఎంపిక చేసి అధికారులు ఆ లబ్ధిదారులకు ఫోటోలు తీయడానికి గ్రామానికి రావడం జరిగిందన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఆ మీటింగ్‌కు స్థానిక కౌన్సిలర్‌ని స్థానిక నాయకులు గానీ గ్రామ ప్రజలకు గాని చెప్పకుండా కేవలం కూటమి అనుకూలంగా ఉండే 20 మందిని మాత్రం పిలుచుకొని వాటి గురించి ఆ వచ్చే పథకాన్ని వారికి మాత్రమే తెలియజేసి వారికి మాత్రమే లబ్ధి పొందేలా అధికారులు చూస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు ఈ విషయాన్ని సమగ్రంగా విచారణ చేసి ఇప్పటికైనా గ్రామ ప్రజలకు సమాచారాన్ని గ్రామ రచ్చబండ దగ్గర మీటింగ్ పెట్టి తెలియజేయాలన్నారు. ఏ లబ్ధిదారుల దగ్గరికి ప్రలోభాలకు లొంగని అధికారులను పంపించి అవి నిజంగా ప్రభుత్వం చెప్పిన విధంగా వాళ్ళు దాని అమలు చేశారా లేదా నిబంధనలకు లోబడి ఉన్నవా లేవా అసలైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందెల చర్యలు తీసుకోవాలన్నారు. ఇంతకు మునుపు వీఆర్వో ఎమ్మార్వో ఆధ్వర్యంలో అదే ప్లేస్ లో మీటింగ్ జరిగితే మేము కలెక్టర్ కూడా కంప్లైంట్ ఇవ్వడం జరిగిందన్నారు. అప్పుడు ఎమ్మార్వో భవిష్యత్తులో అక్కడ ఏ మీటింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. కానీ మళ్ళీ మళ్ళీ ప్రభుత్వ అధికారులు కూటమి నాయకుల సొంత ప్లేస్‌లో మీటింగ్లు పెట్టి ప్రజల అవగాహన పరుస్తున్నారు. ముఖ్యంగా స్థానిక కౌన్సిలర్‌కు ఆహ్వానం లేకుండా ప్రోటోకాల్ పాటించకుండా ఈ మీటింగ్ పెట్టిన అధి కారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరుతున్నామని తెలియజేశారు.



# ఘనంగా జెడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కామన్ మ్యాన్ కార్పొరేట్ స్కూల్), సింహాద్రిపురంలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రఘునాథ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక సందేశాలు అందిం చారు. విద్య అనేది వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాక సమాజ భవిష్యత్తును నిర్మించే శక్తి అని వారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వ పాఠశాలల పాత్ర అమోఘమని కొనియాడారు. ఈ వేడుకల్లో పాఠశాల కమిటీ చైర్మన్ పి.జి. శ్వేత, సబ్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, ఎంపిడిఓ శ్రీని వాసుల రెడ్డి ప్రత్యేక అతిథులుగా పాల్గొని, విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ ప్రభు అధ్యక్షత వహించి పాఠశాల సాధించిన విద్యా ప్రగతి, విద్యార్థుల విజయాలు, భవిష్యత్ లక్ష్యాలపై సమగ్ర నివేదికను ప్రవేశ పెట్టారు. విద్యార్థుల పరేడ్, స్వాగత గీతాలు, ప్రసంగాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరగా అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమం పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తుల సమిష్టి సహకారంతో విజయవంతంగా ముగిసింది.



# హోలీ క్రాస్ సర్కిల్ రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్యే సీరియస్

- ప్రమాదస్థలానికి వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన
- ఇద్దరి మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం
- స్పీడ్ నియంత్రణ, సైన్ బోర్డులు వెంటనే అమలు చేయాలన్న ఆదేశాలు



**సూళ్లూరుపేట – సూర్య వాస్తవం:** సూళ్లూరుపేట పట్టణంలోని హోలీ క్రాస్ సర్కిల్ వద్ద ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందడం తీవ్ర విషాదకరమని, ఈ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ అన్నారు. మృతుల కుటుంబాలకు ఆమె ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. ఈ ప్రమాదం పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలు తీసుకోవాలనే లక్ష్యంతో బుధవారం ఎమ్మెల్యే డా. విజయశ్రీ, ఎన్‌హెచ్ఏఐ అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి హోలీ క్రాస్ సర్కిల్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రమా దానికి దారి తీస్తున్న కారణాలు, రోడ్డు నిర్మాణ లోపాలు, ట్రాఫిక్ నియంత్రణ లోటుపాట్లపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజల ప్రాణ రక్షణే మన ప్రథమ కర్తవ్యం. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారుతున్న పరిస్థితులు ఇక్కడ ఉన్నాయి. ఇకపై అలాంటి దురదృష్టకర ఘటనలకు తావివ్వకూడదు" అని విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. హోలీ క్రాస్ సర్కిల్‌ను అధికారికంగా డేంజర్ స్పాట్‌గా గుర్తించి, తక్షణమే అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. స్పీడ్ బ్రేకర్లు, స్పష్టమైన సైన్ బోర్డులు, రిఫ్లెక్టర్ మార్కింగ్స్, వేగ నియంత్రణ చర్యలు వెంటనే అమలు చేయాలని సూచించారు. అవసరమైతే అదనపు ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని కూడా ఆదేశించారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, అధికారులు సమన్వయంతో పని చేసి శాశ్వత పరిష్కారం దిశగా ముందుకెళ్లాలని కోరారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

# నూతన ఎస్ఐని కలిసిన జనసేన నాయకులు

- పులివెందుల సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్



**వేంపల్లె –సూర్య వాస్తవం:** కడప జిల్లా వేంపల్లి మండలంలోని వేంపల్లి పోలీస్ స్టేషన్లో కొత్త ఎస్ఐ తాహీర్ హుస్సేన్‌ను కలిసి శాలు వాతో ఘనంగాసన్మానించిన జనసేన పార్టీ పులివెందుల సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్. అనంతరము స్థానిక పట్టణంలోని ట్రాఫిక్ సమస్యను ఎస్ఐ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు కడప జిల్లా అధ్యక్షుడు కే పి.వెంకటరమణ, నాగ మల్లికార్జున పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక స్కౌట్

- స్కౌట్ శిక్షణతో బంగారు భవిష్యత్తు,
- ద్వితీయ సోపాన్ శిక్షణ ముగింపు సమావేశంలో ఎమ్మార్వో నరసింహా కుమార్



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం :** క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక స్కౌట్ అని రాయచోటి ఎమ్మార్వో నరసింహ కుమార్ అన్నారు. రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు మార్గాన ఉన్న అర్చన కళాశాలలో ఈనెల 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు 5 రోజులపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు నిర్వహించిన ద్వితీయ సోపాన్ శిక్షణ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్కౌట్ శిక్షణతో విద్యార్థులకు బంగారు భవి ష్యత్తు సమకూరుతుందన్నారు. స్కౌట్‌లో చేరడం ద్వారా విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులతో, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహ రిస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడానికి అవకాశం ఉంటుందన్నారు. నిజజీవితంలో విద్యార్థులు ఎదుర్కొనే సవాళ్లను అధిగమించడానికి స్కౌట్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల జరిగినప్పుడు ప్రథమ చికిత్స అందించి సమీపంలోని ఆసుపత్రికి చేర్చడం, గ్రామాల్లో జరిగే వివిధ కార్యక్రమాల సమయంలో స్వచ్ఛందంగా సేవలందించడం, మంచి అలవాట్ల గురించి ఈ శిక్షణలో నేర్పించడం జరిగిందన్నారు. స్కౌట్ నందు చేరి శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. అనంతరం అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు 5 రోజులపాటు స్కౌట్‌లో చేరడం వల్ల శారీరిక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం అలబడుతుందన్నారు. శిక్షణ కు అవసర మైన అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లీడర్ ఆఫ్ ది కోర్స్ లక్ష్మీకర్, హెచ్ డబ్ల్యు బి నిర్మల, స్కౌట్ మాస్టర్లు చినబాబు, జాఫర్ సాదిక్, ఈశ్వరయ్య, నితిన్ రెడ్డి, గైడ్ కెప్టెన్లు సుజాత, గోవిందమ్మ, ధనలక్ష్మి, సాయి కిరణ్ కుమారి, మంజు ప్రవీణ, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజాదర్బార్‌లో ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల –సూర్య వాస్తవం:** పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి శుక్రవారం వినతులు వింటూ, పరిష్కారాలు కనుగొంటూ కార్యకర్తలు, నాయకులతో మమేకమయ్యారు. శుక్రవారం ఉదయం ఎంపీ అవినాష్ రెడ్డి తన స్వగృహం నందు ప్రజా దర్బార్ సందర్భం గా ప్రజలు అందించినటువంటి వినతులను స్వీకరించి కొన్నింటిని అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రతిపక్ష పార్టీని టార్గెట్ చేస్తూ నిరాధార ఆరోపణలు చేసి వాటిని రుజువు చేయలేక ప్రజల్లో ఇప్పటికే అనేక విషయాల్లో అభాసుపాలు కావడం జరిగిందని ఇప్పటికైనా మంచి ప్రభుత్వం అనుకునే కూటమి పార్టీ ప్రజలకు మంచి చేసే ఆలోచనలను ఆచరణలో పెట్టి ప్రజా సంక్షేమాన్ని అమలు చేయాలని హితువు పలికారు. ఈ కార్య క్రమంలో పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, తేజ, ఓ రసూల్, ఈశ్వరయ్య వైకాపా నాయకులు కార్యకర్తలు, ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నాబార్డ్ వాటర్‌షెడ్ అభివృద్ధికి శంకుస్థాపన

- జిల్లా కలెక్టర్ రాజ కుమారి గనియా, ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి



**ప్యాపిలి –సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లా ప్యాపిలి మండలంలోని ఎస్.రంగాపురం గ్రామంలో శుక్రవారం నాబార్డ్ వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమం లో డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి గనియా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గ్రామాభివృద్ధి, జల సంరక్షణ ప్రాముఖ్యతపై మాట్లాడుతూ, నాబార్డ్ వాటర్‌షెడ్ పథకం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల సంరక్షణ, సాగునీటి వసతుల మెరుగుదలతో పాటు వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలే లక్ష్యంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే

- యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్..

**అన్నమయ్య బ్యూరో –సూర్య వాస్తవం:** చిన్నమండెం మండలం లోని వండాడి గ్రామపంచాయతీలోని తూర్పుపల్లెలో నిర్వహించ బడుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (ఖఛీూ) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగ తదితర వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారో జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 2025 నుండి యూని ఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మొత్తం గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి సంబంధించిన ఆర్థిక సామాజిక, విద్య, ఉద్యోగ, వివరాలను ప్రత్యేక ఆప్ లో నమోదు చేస్తారని తెలిపారు. ఈ సమాచారం ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందడంతోపాటు యువతకు విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

- నూతన గృహప్రవేశ వేడుకలలో ఎంపీ అవినాష్ రెడ్డి



**చక్రాయపేట –సూర్య వాస్తవం:** పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలంలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. వాటిలో భాగంగా గొంది గ్రామంలో టీడీపీ గుండాల చేతిలో నష్టపోయిన రైతుల కుటుంబాలను పరామర్శిస్తూ, పొలం వద్ద తగాదా ఉన్న దారులను పరిశీలించిన ఎంపీ, కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చిన ఎస్ఐ పట్టించుకోలేదనీ ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి రైతులు మొరపెట్టుకున్నారు. వీరాంజనే యులు భూమిలో ఉన్న బోర్న్ పైపులు పగలగొట్టి భూములు ఆక్రమించుకున్నారనీ ఆవేదన చెందిన కుంటుంబం, పడకోన నార్వ నుండి తూముకుంట కు పైపులైన్ వేస్తే పొలాలకు నీరు అందించవచ్చని ఎంపీకి మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి వివరించారు. గడ్డంవారి పల్లె గ్రామం లో డీకేటి పట్టా ఉన్నప్పటికీ కబ్జా చేసి ప్రభుత్వ బోర్డు నాటారు. అనంతరం కల్లూరు పల్లెలో మనోహర్ నాయుడు గృహ ప్రవేశం కార్యక్రమంలో వైఎస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. అనం తరం కాట్లగంట వారిపల్లెలో త్రాగునీరు బోరును ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యంపై గురి.. విధి నిర్వహణలో సిరి

- పోలీసులకు ఆయుధ నైపుణ్యం తప్పనిసరి
- స్వయంగా ఫైరింగ్ చేసి సిబ్బందిలో జోష్ నింపిన అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి
- ఫైరింగ్ రేంజ్‌లో ఏకే-47, ఎస్ఎల్ఆర్, గ్లాక్ పిస్టల్‌తో అదరగొట్టిన ఎస్పీ
- రాయచోటి పోలీసు పరేడ్ మైదానంలో ఏఆర్ సిబ్బందికి వృత్తి నైపుణ్య పరీక్షలు..





**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం:** శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ఆయుధమే కవచమని, దాని వినియోగంపై ప్రతి ఒక్కరికీ తిరుగులేని పట్టు ఉండాలని, అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు. శుక్రవారం కడప శివార్లలోని ఫైరింగ్ రేంజ్‌లో నిర్వహించిన ఏఆర్ 'మొబిలైజేషన్' శిక్షణ కార్య క్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేవలం ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఆదర్శంగా నిలిచారు ఎస్పీ స్వయంగా రంగంలోకి దిగి ఏకే-47, ఎస్ఎల్ఆర్, అత్యాధునిక గ్లాక్ పిస్టల్‌తో లక్ష్యాన్ని గురి తప్పకుండా ఛేదించి అందరినీ అశ్చర్యపరిచారు. ఎస్పీ ఫైరింగ్ ప్రతిభను చూసి అక్కడి సిబ్బంది ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. ఆయుధాన్ని వాడటం అంటే కేవలం కాల్చడం మాత్రమే కాదు, అత్యవసర సమయాల్లో ఎంత వేగంగా స్పందిస్తామనేదే ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ఎస్పీ ఆదేశాల మేరకు, రాయచోటి పోలీస్ పరేడ్ మైదానంలో ఏఆర్ సిబ్బందికి ప్రత్యేక వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. ఏఆర్ డిఎస్పీ డి. ఏడుకొండల రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో: స్క్వాడ్ డ్రిల్, ఆమ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్‌తో సిబ్బంది చురుకుదనాన్ని పరిశీలించారు. అత్యాధునిక ఆయుధాలను అతి తక్కువ సమయంలో విడదీయడం, తిరిగి అమ ర్చడం వంటి అంశాల్లో పరీక్షలు నిర్వహించారు. విధి నిర్వహణలో ఒత్తిడిని జయించేందుకు శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణే మన ప్రథమ కర్తవ్యం. ఆయుధాలపై పూర్తి పరిజ్ఞానం ఉన్నప్పుడే విధి నిర్వహణలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నిరంతర సాధన ద్వారానే వృత్తిపరమైన మెళకువలు సొంతమవుతాయి" అని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన పోలీసులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. వెంకటాద్రి, మదనపల్లి డీఎస్పీ ఎస్.మహేంద్ర, రాయచోటి డిఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, ఏఆర్ డిఎస్పీ డి.ఏడుకొండల రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, ఏఆర్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** ఈ నెల 16, 17, 18 తేదీలలో అనంతపురం గ్రామంలో జరగబోవు గంగమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి సోదరుడు రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గంగమ్మ దేవాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్, త్రాగునీరు సమస్య ,ఆర్టీసీ బస్సుల పార్కింగ్, ప్రాథమిక ఆరోగ్య శిబిరం, విద్యుత్ అలంకరణ, వాటిపై సమీక్ష నిర్వహించారు. గంగమ్మ జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతర రోజు ఆర్టీసీ బస్సులకు పార్కింగ్లు త్రాగునీరు సమస్య ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

అంతేగాకుండా విద్యుత్ స్తంభాలు చాందిని బండ్లకు తగలకుండా ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. ప్రసాదాలు తయారులో నాణ్యత పెంచా లని గతంలో కొన్న ప్రసాదం కంటే బాగుండాలన్నారు. జాతర ప్రాంగణంలో ఎక్కడే గాని ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతరలోని మంచినీటి పథకం బోర్లు మోటార్లు చెడిపోకుండా చూడాలన్నారు. ఉచితంగా ట్యాంకర్ ద్వారా నీరు దాతలు సహకరించాలన్నారు

**మండిపల్లి నాగిరెడ్డి ట్రస్టు ద్వారా గేటు చెల్లిస్తాం**

జాతరలోకి వచ్చే వ్యాపార బండ్లకు వాహనాలకు మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా టోల్గేట్ చెల్లిస్తామని లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

జాతర లోకి వచ్చే చిరు వ్యాపారస్తులు బండ్లకు గతంలో అధిక సంఖ్యలో వసూలు చేస్తున్నారని దీనికి తోడుగా తమ ట్రస్టు ద్వారా ఆలయానికి 8 నుంచి 10 లక్షలు ట్రస్టు చెల్లిస్తుందన్నారు. అంతే కాకుండా బండలాగు పోటీలలో మొదటి బహుమతి లక్ష పదహారు వేల రూపా యలు ప్రథమ బహుమతి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్, ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ క్రాంతి కుమార్, ఎంపీడీవో రెడ్డయ్య, సిఐ కృష్ణంరాజు, నాయక్ ఆలయ ఈవో శ్రీనివాసులు, ఏపీ ఎస్పీడీఎల్ అధికారి విశ్వనాథ్, సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి, టిడిపి నాయకులు చెన్నకేశవరెడ్డి, రాజంపేట పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు రమ్య, ఆర్టీసీ డిఎం డాక్టర్ రియాజ్, రిజ్వాన్ పంచాయతి సెక్రటరీ, వెంకటయ్య, వీఆర్వో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు గంగ కాలువలో మరో మృతదేహం లభ్యం



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** బ్రహ్మంగారిమఠం మండలం ముడుమాల గ్రామ పంచాయతీ పరిధిలో చిన్నాయపల్లె దగ్గర వున్న తెలుగుగంగా కాలువలో మరో మృతదేహం లభ్య మైంది. ఈ సందర్భంగా స్థానికుల సమాచారం మేరకు ముడుమాల గ్రామానికి చెందిన కోడూరు జయన్న, చిన్నక్కలకు చెందిన కోడూరు సతీష్ కుమార్(19)గా గుర్తించారు. ఈ క్రమంలో స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించి స్థానికుల సమాచారం తీసుకొని పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. ఇది హత్యనా, ఆత్మహత్యనా ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉందని విచారణ చేస్తున్నామని సబ్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు.

# జాతీయ ఉర్దూ కవి సమ్మేళనానికి ఉర్దూ కవి హాషింతలీఖ్‌కు ఆహ్వానం



**రాయచోటి-సూర్య వాస్తవం:** తమిళనాడు రాష్ట్రం తిరుపాతూర్‌లో నిర్వహించే జాతీయ ఉర్దూ కవి సమ్మేళనానికి డాక్టర్ షీన్ మీ హాషిం తలీఖ్ కు మిలాద్ ఉన్ నబీ కమిటీ వారు ఆహ్వానం పంపారు. ఈ జాతీయ ఉర్దూ కవి సమ్మేళనానికి కాన్పూర్, బనారస్, బెంగళూరు మద్రాస్, హైదరాబాద్, నాగపూర్ ఇతర ప్రదేశాల నుండి ప్రముఖ ఉర్దూ కవులు పాల్గొంటున్నారని హాషిం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ భాష లో ఇలాంటి కవి సమ్మేళనాలు జరగడం హర్షించ ్దగ్గ విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ఉర్దూ భాష అభివృద్ధికి బాటలు ఏర్పడతాయని, రాబోయే కాలంలో ఉర్దూ భాష ఉన్నతికి సహకరిస్తాయని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# నేడు ఆనందోత్సవ పత్తికొండ రథోత్సవం

- అంతా బ్రహ్మమయం....
- శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం
- భక్తులందరికీ బోడ చిన్న లింగమయ్య శుభాకాంక్షలు



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** పత్తికొండ పట్టణంలో వెలసిన కాలజ్ఞాని, మహాయోగి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం సందర్భంగా భక్తులందరికీ బోడ చిన్న లింగమయ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో మీ జీవితంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, జ్ఞానం, సిరి సంపదలు కలగాలని కోరుకుంటూ, "అంతా బ్రహ్మమయం" అనే స్వామివారి బోధనను స్మరించుకుందాం అన్నారు.

# నేడు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

- ఏఈ జి.సుబ్బరాయుడు

**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లి పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలు జరిపి లైన్ పనులు చేస్తుండటంతో శనివారం కొన్ని ప్రాంతాల్లో ఉదయం 9 నుండి సాయంత్రం 3గంటల్లవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుబ్బరాయుడు తెలిపారు. కొత్త గర్ల్స్ హై స్కూల్, బాయ్స్ హై స్కూల్, ఆపోజిట్ ఏరియా బ్యాంకు సర్కిల్, అన్నపూర్ణ హోటల్, వివేకానంద డిగ్రీ కాలేజ్, బాలి శెట్టిలో నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.



# జాతీయ స్థాయి కూడో పోటీలకు నారాయణ స్కూల్ విద్యార్థి ఎంపిక



**కదిరి -సూర్య వాస్తవం:** విశాఖపట్నంలో డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో జనవరి 31 - టు ఫిబ్రవరి 1 వరకు నిర్వహించిన కుడో మిక్సింగ్ మార్షల్ ఆర్ట్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో కదిరి నారాయణ స్కూల్ విద్యార్థి షాజాద్ (42-45) కేజీల కేటగిరీలో కుమ్మితే( ఫైట్) పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడు. అనంతరం పూనాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో స్థానం సంపాదించాడు. ఈ ఘనత సాధించిన విద్యార్థి షాజాద్‌కి నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ సర్ఫ్ రాజ్ ఖాన్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని ఆవిష్కరించి అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్ సర్ఫ్‌రాజ్ ఖాన్ మాట్లా డుతూ విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్‌లో విజయం సాధించాలంటే క్రమశిక్షణగా తో పాటు కఠోర సాధన చేయాలని, కృషి పట్టుదలతో ఏ రంగంలోనైనా విజయాలు సాధించగలుగుతారని తెలిపారు. అలాగే క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఇచ్చిన మాస్టర్ అక్బర్ అలీని అభినందించారు. పీడీ హరి జాతీయస్థాయికి ఎంపికైన షాజాద్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ అకాడమీ డీన్ విష్ణు, ఏవో జక్రియ, విద్యార్థి తల్లిదండ్రులు ముస్తఫా వలి పాల్గొన్నారు.

# చౌడేశ్వరి అమ్మవారికి విశేష పూజలు



**పులివెందుల -సూర్య వాస్తవం:** పులి వెందుల పట్టణంలోని బ్రాహ్మణ పల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన సాక్షిమాత, కాశి విశాలాక్షి అయిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పవిత్రమైన మాఘ మాసం, 3వ శుక్రవారం పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, కుంకు మార్చన, మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకించి ఆలయున రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు... ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్, అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ప్రతి శుక్ర, పౌర్ణమి, అమావాస్య రోజున అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగు తుందన్నారు. ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి .మాఘ మాస మూడవ శుక్రవారం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు ఆలయ ప్రాంగణంలో అమ్మవారి పల్లకి ప్రాకారోత్సవ సేవ వైభవోపేతంగా జరిగింది.. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పేకాట స్థావరంపై దాడి

- ఏడుగురిని పట్టుకున్న పోలీసులు



**డక్కిలి- సూర్య వాస్తవం:** మండలంలోని వెలికల్లు గ్రామ అటవీ ప్రాంతంలో రహస్యంగా పేకాట ఆడుతున్న ఏడుగురుని డక్కిలి సబ్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ పట్టుకున్నారు. డక్కిలి ఇన్‌స్పెక్టర్ శివ శంకర్ తెలిపిన వివరాలు గత కొంతకాలంగా వెలికల్లు గ్రామం తెలుగుగంగ కాలవ అటవీ ప్రాంతంలో నిత్యం పేకాట ఆడుతున్నట్లు సమాచారం వచ్చిందని శుక్రవారం పక్కా ప్రణాళికతో తన సిబ్బందిని అప్రమత్తం చేసి పేకాట ఆడుతున్న ఏడు మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకు న్నారు. వారి నుండి 4 సెల్ ఫోన్లు, ఆరు ద్విచక్ర వాహనాలు, 4850 నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన పేకాట రాయుళ్లపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. మండలంలో పేకాట, కోడిపందాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలియజేశారు. ఈ దాడిలో అజయ్, రవితేజ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విద్యాంజలి 2.0పై అవగాహన



**డక్కిలి- సూర్య వాస్తవం:** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి 2.0పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలకు కావలసిన అభివృద్ధి పనుల కోసం రిజిస్ట్రేషన్ చేసుకునే విధానంపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పిం చారు. విద్యాంజలి 2.0 ద్వారా మనబడి- మన భవిష్యత్తు పనులను కూడా చేసుకునే వీలుందని మండల విద్యా శాఖ అధికారులు కె.వెంకటేశ్వర్లు, పి.జగదీష్ బాబు తెలియజేశారు.

## పట్టాదారు పాసుపుస్తకంలోని
# క్యూఆర్ కోడ్ ద్వారా భూమి వివరాలు...

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** పట్టాదారు పాసు పుస్తకంలోని క్యూఆర్ కోడ్ ద్వారా భూమి వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కర్నూతల వెంకటరాజు గారి పల్లి గ్రామాలలోని పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకం లోని క్యూఆర్ కోడ్ ద్వారా భూమి యజమాని భూమి వివరాలు సులభంగా తెలుసుకోవచ్చు అన్నారు. జిల్లాలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న రాజముద్ర తో కలిగిన నూతన పట్టదార పుస్తకాలను ప్రతి రైతు పొందాలన్నారు. అంతే కాకుండా ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో అధునాతన సాంకేతికత ద్వారా భూమి సమస్యలను వివాదాలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. సాంకేతికతతో సెంటీమీటర్ కూడా తేడా జరగకుండా రీ సర్వేలో రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ అధునాతన సాంకేతికత ద్వారా రైతుకు ఎంత భూమి ఉండేది ఎక్కడ ఉండేది అన్న అంశాలు స్పష్టంగా ఈ పరికరం ద్వారా తెలుసు కోవచ్చు అన్నారు. ప్రతి రైతు ప్రభుత్వం అందిస్తున్న రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు ఖచ్చితంగా పొందాలన్నారు. అనంతరం పలువురు రైతులతో మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకంలో సరైన వివరాలు నమోదు చేసి ఉన్నారా ఏమైనా పొరపాట్లు ఉన్నాయా అన్న విషయాలపై ఆరా తీశారు. పట్టాదారు పాసుపుస్తకంలో ఆధార్ నెంబరు సరిగా ఉన్న లబ్ధిదారుని వివరాలు అన్నీ ఖచ్చితంగా ఉండాలని లేని పక్షంలో రెవెన్యూ అధికారులకు దర్యాప్తు రూపంలో పిర్యాదు చేసి తప్పులను సరిదిద్దుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ క్రాంతి కుమార్ ఆర్ఐ రాజేష్ విఆర్ఓ లక్ష్మీకాంతమ్మ రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యక్ష దృష్టి

- 'ప్రజా దర్బార్'కు విశేష స్పందన
- సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ చర్యలు
- సూళ్లూరుపేటలో 49 అర్జీల స్వీకరణ... తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు



**పెళ్లకూరు - సూర్య వాస్తవం:** ప్రజల సమస్యలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా, నేరుగా విని పరిష్కరించడమే లక్ష్యంగా సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ హాజరై, ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించి వారి సమస్యలను సవివరంగా తెలుసుకున్నారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, భూ వివాదాలు, పింఛన్లు, పట్టాలు, వైద్య సేవలు వంటి పలు అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ప్రతి అర్జీని వ్యక్తిగతంగా పరిశీలించిన ఎమ్మెల్యే, సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజా దర్బార్‌లో మొత్తం 49 అర్జీలు స్వీకరించగా, వాటిలో మున్సిపల్ శాఖకు సంబంధించినవి 27గా అత్యధికంగా ఉన్నాయి. రెవెన్యూ (ఎంఆర్వో) శాఖకు 13 అర్జీలు, పంచాయతీ రాజ్ శాఖకు 6 అర్జీలు అందాయి. అలాగే వైద్య ఆరోగ్య శాఖకు 1, విద్యుత్ శాఖకు 1, దేవాదాయ శాఖకు 1 అర్జీ స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నెలవల విజయశ్రీ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. ప్రజల సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించడమే తమ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ వంటి కార్యక్రమాల ద్వారా పాలన ప్రజలకు చేరువవుతుందని, సమస్యలపై ప్రత్యక్ష అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు. అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని, నిర్ణీత కాలంలో పరిష్కారం చూపాల్సిందేనని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రజల నమ్మకమే తన బలమని, అదే నమ్మకాన్ని నిల బెట్టుకునేలా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రజా సమస్యలపై నిర్వహించిన ఈ ప్రజా దర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.



## వివక్షకు తావులేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి




**గుంతకల్ - సూర్య వాస్తవం :** గుంతకల్ రెవెన్యూ డివిజనల్ అధికారిఆదేశాలు మేరకు, డాక్టర్ అరుణ, రఘునందన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏడవ సచివాలయం పాత గుంతకల్లు అంగన్వాడి కేంద్రంలో లింగ వివక్షత అవగాహన, బాల్య వివాహాలపై వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ డాక్టర్లు మాట్లాడుతూ మహిళలు, ఆడపిల్లలపై వివక్ష లేని సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యనారాయణ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యపరంగా, సామాజిక పరంగా ఎదిగేందుకు విద్య ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా వివక్షత లేని సమాజ నిర్మాణం కూడా సాధ్యమవుతుందన్నారు. సమాజంలో నెలకొన్న అశాస్త్రీయ భావజాలాన్ని రూపుమాపేందుకు సిద్ధమవ్వాలని తెలిపారు .సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఇందిరమ్మ మాట్లాడుతూ బాల్య వివాహరహిత సమాజం ఏర్పాటు కి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ డిప్యూటీ కమిషన్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళల భద్రతపై అవగాహన
**- సీఐ.నరసింహులు**

**వేంపల్లె -సూర్య వాస్తవం:** మండలంలోని పాములూరు గ్రామంలో మహిళల భద్రత పై అవగాహన కల్పించే కార ్యక్రమాన్ని నిర్వహించినట్లు సీఐ. నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు డయల్ 112 సేవలు, శక్తి యాప్ వినియోగం, బాల్య వివాహాల నివారణ, వరకట్న వేధింపులు మరియు కుటుంబ హింసపై చట్టపరమైన చర్యల గురించి వివరించారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేదా వేధింపులు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని, పోలీస్ శాఖ తక్షణమే స్పందిస్తుందని సీఐ. తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం ద్వారా వేగంగా సహాయం పొందవచ్చని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వరకట్న వేధింపులు, కుటుంబ హింస వంటి సమస్యలను మహిళలు సహించకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో చట్టాలపై అవగాహన పెరిగి, తమ భద్రతపై మరింత జాగ్రత్త వహించే అవకాశం ఉంటుందని సిఐ నరసింహులు పేర్కొన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలు, మహిళల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.



## ప్రభుత్వ పాలిటెక్నిక్ కదిరిలో ప్రాంగణ నియామకాలు

**కదిరి - సూర్య వాస్తవం:** కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు ఇండి గ్రిడ్ కంపెనీ వారిచే ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఇందులో భాగంగా వారు రాత పరీక్ష, మౌఖిక పరీక్షలు నిర్వహించి కళాశాల నుండి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసినట్లు కంపెనీ యాజమాన్యం కళాశాల ప్రిన్సిపల్ పి.భాస్కర్ తెలియజేశారు. ఈ కంపెనీ నంబులపూల కుంట దగ్గర వెలిగల్లు గ్రామంలో సౌర పలకల ద్వారా 100 మెగా వాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు. ఈ ప్రక్రియలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 14 మంది రాత పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 9 మంది మౌఖిక పరీక్షకు ఎంపికయ్యారు. వారిలో ముగ్గురు విద్యార్థులు కంపెనీ ఎంపిక చేసుకున్నారు. ఎంపిక అయిన వారి వార్షిక వేతనం మూడు లక్షలు అని కంపెనీ యాజ మాన్యం తెలియచేశారు. దీనికి కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్ పి.భాస్కర్, అధ్యాపక సిబ్బంది ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## జిల్లా వర్కింగ్ ప్రధాన కార్యదర్శిగా పూంజా నాగరాజు ఎంపిక



**పామిడి- సూర్య వాస్తవం:** జాతీయ రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది వివై. మూర్తి, అనంతపురం జిల్లా రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ ప్రధాన కార్యదర్శిగా పామిడి మం డలం సొరకాయల పేట గ్రామానికి చెందిన పుంజా నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న రాజ్యాంగం ఏర్పడి, దేశానికి సార్వభౌమాధికారం ప్రజాస్వామ్యం ఏర్పడి 76 సంవత్సరాలు పూర్తి అయినా దేశంలోని రాబందులు గుండాలు రౌడీలు దౌర్జన్య కారుల ఆగడాలకు సామాన్య ప్రజానీకం బలి అవుతున్నారని, కనీసం ఇది అన్యాయం అని ఎదిరించే శక్తి కూడా ధైర్యము కూడా లేకుండా జీవిస్తున్నారని, సమాజంలో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ ప్రజలకు పూర్తిగా రాజ్యాంగం ప్రజాస్వామ్యం హక్కులు సార్వభౌమాధికారం చట్టం ఇలాంటి వాటిపై అవగాహన లేక రాబందులకు భలవుతున్నారన్నారు. అలాంటి వారికి సలహాలు సూచనలు హక్కులు తదితర వాటి గూర్చి బోధించి చైతన్య వంతులుగా మార్చి ధైర్యం చేకూర్చుటయే ఈ సంస్థ కర్తవ్యమన్నారు. అవినీతి అన్యాయం అక్రమం దౌర్జన్యం గుండాయిజం తదితర అసాంఘిక శక్తులను ఎదుర్కొనుట సంస్థ లక్షణ పుంజా నాగరాజు పేర్కొన్నారు.

## చౌక దుకాణాలు, అంగన్వాడీ సెంటర్లలో ఆకస్మిక తనిఖీ చేసిన ఫుడ్ ఛైర్మన్



**పులివెందుల -సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలో చౌక దుకాణాలను, అంగన్వాడీ సెంటర్లను శుక్రవారం ఫుడ్ కమిటీ ఛైర్మన్ విజయ్ ప్రతాపరెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌక దుకాణాలలో ఎలాంటి అవకతవకలు జరగడం లేదన్నారు. ప్రజలకు సక్రమంగా డీలర్లు రేషన్ పంపిణీ చేస్తున్నారన్నారు. పిల్లలకు రావలసిన సరుకులన్నీ సక్రమంగా అందుతున్నాయా లేదా అని అంగన్వాడీలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. అంగన్వాడి సెంటర్లలో పిల్లల సంఖ్య తక్కువగా ఉందన్నారు. పిల్లలను పెంచే విధంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు చూడాలన్నారు. అనవసరమైన సెంటర్లను తగ్గిస్తే సరిపోతుంది ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ సుధీర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు స్తంభానికి ఢీకొట్టిన ఇన్నోవా కారు



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** మండలంలోని లక్కిరెడ్డిపల్లి చింత కుంటపల్లి సమీపంలో ఇన్నోవా కారు గురువారం అర్ధరాత్రి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టడంతో కారు ముందుభాగాలు నుజ్జునుజ్జు అయ్యాయి. అయితే కారులో ఉన్న వ్యక్తులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. రాయచోటి నుంచి వేంపల్లికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు.

# పేదల ప్రాణాలకు ప్రభుత్వ భరోసా

## - సీఎంఆర్ఎఫ్ చెక్కుల భారీ పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ





**సూళ్లూరుపేట - సూర్య వాస్తవం:** పేదల పాలిట ఆపద్బాంధవుడిగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తోందని మరోసారి స్పష్టమైంది. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల పాలనలో, యువనేత మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నది కేవలం ప్రభుత్వం కాదు... పేదల బాధను అర్థం చేసుకునే పాలన వ్యవస్థ అని ఆమె వ్యాఖ్యానించారు. అనారోగ్యంతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ఆర్థిక భారం మోయలేని స్థితిలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఆఫ్) ఒక వరంలా మారిందని ఆమె తెలిపారు. ఈ క్రమంలో సూళ్లూరుపేటలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పంపిణీ చేశారు.

**26 మందికి రూ.27.19 లక్షల సాయం**

ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మాత్రమే 26 మంది లబ్ధిదారులకు గానూ మొత్తం ?27,19,779 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, శస్త్రచికిత్సలు, అత్యవసర చికిత్సల కోసం ఆర్థిక సహాయం అవసరమైన బాధితులకు ఈ సాయం ఎంతో ఉపశమనం కలిగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**ఇప్పటివరకు 391 మందికి రూ4.18 కోట్లు**

సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో ఇప్పటివరకు మొత్తం 391 మంది బాధితులకు గానూ రూ.4,18,96,658 విలువైన సీఎంఆర్ఎఫ్ సహాయాన్ని ప్రభుత్వం అందించినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆరోగ్య రంగంలో పేదలకు నేరుగా సాయం చేరుతోందని, ఇది చంద్రబాబు నాయుడు పాలనకు నిదర్శనమని ఆమె అన్నారు.

**అర్హులెవ్వరూ మిస్ కాకూడదు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ విలేకరులతో మాట్లాడుతూ "అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడటమే నా లక్ష్యం. పేదల ఆరోగ్యం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి నేనున్నాను. ప్రభుత్వం మీ వెంటే ఉంటుంది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ సాయంతో తమకు ప్రాణాధారం లభించిందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.



# కార్డుదారులకు తూకం ప్రకారం సరుకులను దుకాణదారులు అందించాలి

## - జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం :** కార్డుదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తూకం ప్రకారం సరుకులను చౌక ధరల దుకాణదారులు అందించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని రాజీవ్ కాలనీలో ఉన్న చౌక ధరల దుకాణాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులో నిత్యావసర సరుకులను పరిశీలించి భౌతిక నిల్వలలో ఎలాంటి వ్యత్యాసం లేనట్లుగా గుర్తించారు. ఇందులో భాగంగా వచ్చిన కార్డుదారులతో ఏఏ సరుకులను ఇస్తున్నారని జెసి విచారించగా, బియ్యము, పంచదార, గోధుమపిండి ఇస్తున్నారని కార్డుదారులు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కార్డుదారులకు తూకం ప్రకారం సరుకులను చౌక ధరల దుకాణదారులు ఇవ్వడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కనుక చౌక ధరల దుకాణదారులు ప్రతి కార్డుదారునికి వారికి కేటాయించిన నిత్యావసర సరుకులు సరైన తూకంతో ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ షాపును తెరిచి ఉంచి కార్డుదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పంపిణీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు, వికలాంగులకు మరియు మంచానికి పరిమితమైన వారికి ప్రతినెల వారికి కేటాయించిన నిత్యవసర సరకులను వారి ఇంటి వద్దనే పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో చౌక ధరల దుకాణదారులు అవకతవకలకు పాల్పడినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సీఎస్డీటి భాష పాల్గొన్నారు.

# శ్రీ వెంకటాద్రి స్వామిని ఘనంగా సన్మానించిన అయ్యప్ప స్వామి సేవా సమితి



**బ్రహ్మంగారి మఠం- సూర్య వాస్తవం :** జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానంకు నూతన మఠాధిపతులుగా నియమితులై త్వరలో పట్టాభి శేఖం తీసు కొంటున్న బ్రహ్మంగారి వంశీకులు 8 వ తరం 12వ మఠాధిపతులు శ్రీశ్రీ శ్రీ వీర ధర్మజ వెంక టాద్రి స్వాముల వారిని స్తానిక అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యములో గురుస్వాములు రమణయ్య, శ్రీరాములు, రామసుబ్బారెడ్డి, సారె రామానాయుడు, విజయ్ గౌడ్, నాగేంద్ర (సెల్ పాయింట్), కిషోర్ గౌడ్ మొదలగు వారు పాల్గొని శ్రీ వెంకటాద్రి స్వాముల వారికి అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అందజేసి, దుశ్శాలువా, పూల మాల వేసి ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు.

# మఠాధిపతి పట్టాభిషేక మహోత్సవ ఆహ్వాన పత్రిక విడుదల



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన వీర బ్రహ్మేంద్ర స్వామి మఠం నూతన మఠాధిపతి పట్టాభిషేకం ఆహ్వాన పత్రికను మఠం కార్యాలయంలో మేనేజర్ ఈశ్వరయ్య చారి చేతుల మీదుగా మఠాధిపతి సోదరులు వీరంభట్లయ్య స్వామి దత్తాత్రేయ



స్వామి బావమరిది పిపిఎన్ ప్రసాద్ సమక్షంలో ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ చేసి మొదటి పత్రికను మఠం ఆలయ ప్రధాన అర్చకులు వీరబ్రహ్మాచార్యులు (బేస్తవారిపేట పూజారి)కి అటు పిమ్మట శ్రీ ఈశ్వరి దేవి మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వాముల వారికి అందజేశారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి భక్తులు శిష్యులు గ్రామ ప్రజలు శ్రేయోభిలాషులు ఆత్మీయులు అందరూ పట్టాభిషేక కార్యక్రమ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ పట్టాభిషేక మహోత్సవానికి అందరూ ఆహ్వానితులని వెల్లడించారు.

# అట్టహాసంగా పోలీస్ క్రీడలు ప్రారంభం

## - ఘనంగా ప్రారంభించిన అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** నిత్యం విధుల్లో బ్యుజీగా ఉండే పోలీసు సిబ్బందికి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫిజికల్ ఫిట్ నెస్‌తో పాటు ఎంతో మానసికోల్లాసాన్ని కల్గిస్తాయని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. కొంత వరకు పని ఒత్తిడి నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని... నిత్యం మనం చేసే విధులకు ఈ క్రీడా స్ఫూర్తి ఎంతో దోహదం చేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే జిల్లా పోలీస్ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ -2025 స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్లో జిల్లాలోని ఏ.ఆర్., స్పెషల్ పార్టీ విభాగాలతో కలిపి ఏడు క్రీడా బృందాలు పాల్గొన్నాయి. ముందుగా... స్పోర్ట్స్ మీట్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభమయినట్లు సంకేతంగా కాగడా( జ్యోతి) వెలిగించారు. పతా కాలను ఆవిష్కరించారు. శుభ సూచికగా తెల్ల కపోతాలను, బెలూన్లను ఎగురవేశారు. జిల్లా ఎస్పీ ఈ బృందాలను పరిచయం చేసుకుని వారి నుంచీ గౌరవవందనం స్వీకరించారు. ఆ తర్వాత అనంతరం ఎస్పీ మాట్లాడారు. ఆయన మాటల్లోనే... గౌరవ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు ప్రతీ సంవత్సరం స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహిస్తున్నాం. హోదాలు మరచి అందరూ ఒక టీంగా ఏర్పడి కష్టించాల్సి ఉంటుంది. చిన్న పెద్ద అనే బేధాలు లేకుండా సిబ్బంది మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది. అంతేకాకుండా ఒక పని కోసం అందరూ కలసి శ్రమించే సమిష్టితత్వం అలవడుతుంది. సిబ్బంది మధ్య సమన్వయం పెరుగుతుంది. సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి సవాళ్లనైనా సులువుగా ఎదుర్కోవచ్చు. పోలీసుశాఖలో ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ, దేహదారుఢ్యం కల్గి ఉండటం చాలా ముఖ్యం. ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వల్ల ఇవి మెరుగుపడుతాయి. స్పోర్ట్ అండ్ గేమ్స్ లో పాల్గొనే ప్రతీ ఒక్కరూ నిబద్ధత కల్గి ఉండాలి. ఇదే మాదిరిగానే నిత్యం మనం చేసే విధుల్లో నిబద్ధత కనబరిస్తే ప్రజలకు మెరుగైనసేవలు అందించవచ్చు. తద్వారా పోలీసుశాఖకు కూడా మంచి పేరు వస్తుంది. పోలీసుశాఖలో చేరిన తొలినాళ్లలో నేర్చుకున్న శిక్షణను ఇవి మరువనీయవు. జిల్లాలో నిర్వహించే క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి రేంజ్ , రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోలీసు క్రీడల్లో బాగా రాణించి జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం ...800 మీటర్ల పరుగు, వాలీబాల్ క్రీడలను ఎస్పీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి , ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్వినీ మణిదీప్ ,ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, నీలకంఠేశ్వరరెడ్డి(ఏ.ఆర్ ), సూర్యనారాయణరెడ్డి (డిటిసి), సి.ఐ లు ధరణికిశోర్, రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్, శేఖర్, వెంకటేష్ నాయక్, నీలకంఠ, జయపాల్ రెడ్డి, శివగంగాధర్ రెడ్డి, దేవానంద్ , రాగిరి రామయ్య, వలీబాష, కరుణాకర్,ఆర్ఐలు పవన్ కుమార్, మధు, రాముడు, ఎస్సైలు రుష్యేంద్రబాబు, గౌస్ ,ఆర్ ఎస్ ఐ లు జాఫర్, బాబ్జాన్, మగ్బూల్, రమేష్ నాయక్ ,జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఐ జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, సరోజ, తదితరులు పాల్గొన్నారు.





# నేడు టీడీపీ ఉపాధ్యక్షుడిగా కానా మల్లికార్జున రెడ్డి ప్రమాణ స్వీకారం



**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం:** మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు నేడు కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటలకు తెలుగుదేశం పార్టీ కడప జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ ఉపా ధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కానా మల్లికార్జున్రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలిరావాలని ఆయన కోరారు.

# ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన డీసీఎంఎస్ చైర్మన్



**కర్నూల్ -సూర్య వాస్తవం:** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు కు మీ భూమి - మీ హక్కు కార్యక్రమం లో భాగంగా విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మర్యాద పూర్వకంగా కలిసి బీసీల సమస్యలను మరియు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ యొక్క సమస్యలను విన్నవించిన వై. నాగేశ్వరరావు యాదవ్ డిసిఎంఎస్ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )